క్లుప్తంగా

మాంసం దుకాణాలు మూసేయాలి

పలమనేరు: అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని అన్ని చికెన్, మటన్, చేపల దుకాణాలను మూసేయాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని దాబాలు, హోటళ్లలో మాంసాహార పదార్థాలను విక్రయించరాదని హెచ్చరించారు. ఉల్లంఘించిన వారికి రూ.5వేల జరిమానా విధించనున్నట్లు ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కావేటిగారిపల్లె హైస్కూలు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం మంజువాణి శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన యూ.సంతోష్, పి.వంశీకారెడ్డి జిల్లా స్థాయిలో గెలుపొంది అక్టోబర్ నెలలో విశాఖ జిల్లాలో రాష్ట్రస్థాయిలో అనకాపల్లెలో జరగబోయే అండర్-17 హాకీ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడి ఎన్నిక



గురురాజారావు

పలమనేరు: ఏపీ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పలమనేరుకు చెందిన గురురాజారావు ఎంపికయ్యారు. ఇటీవల కాకినాడలో జరిగిన సంఘ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ ఎంపిక జరిగినట్టు ఆయన శనివారం పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గానికి జయరామనాయుడు, కృపాకరవర్మ, సురేంద్రరెడ్డి ఎంపికైనట్టు తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా సంఘనేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మెరుగైన సేవలు అందించాలి



రికార్డులు తనిఖీ చేస్తున్న ఈఓపీఆర్డీ

సోమల: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి ఆదేశించారు. శనివారం ఆమె సోమల-1 సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో రికార్డులతో పాటు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌కుమార్, సచివాలయ సిబ్బంది ధరణీ చంద్ర, వెంకటా చలపతి, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసూన పాల్గొన్నారు.


దళితుల సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న ఎంపీపీ, తహసీల్దార్

పుంగనూరు: ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని తహసీల్దార్ సీతారామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీల శ్మశాన వాటికలు దురాక్రమణ కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సభ్యులు పలు సమస్యలపై చర్చించారు. సమస్యలను అధికారులు నమోదు చేసుకుని వచ్చే సమావేశంలోపు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ డీఈఈ మహేష్, ఏఓ రాజేశ్వరి, సభ్యులు రాజు, అశోక్, చిన్నప్ప, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధన చేయాలి



రికార్డులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

చిత్తూరు రూరల్: విద్యార్థులకు మెరుగైన విద్యబోధన చేయాలని ఉపాధ్యాయులకు జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. చిత్తూరు మండలం అయ్యప్పగారిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు.

ఆరోగ్య సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష



గుండ్లసాగరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్



పలమనేరు: మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్



పుంగనూరులో..



నాగిరెడ్డిపల్లెలో..



సోగడబళ్లలో..

● ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్

గుడుపల్లె: గ్రామీణ ప్రాంతాల పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష శ్రీరామరక్షగా ఉందని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పేర్కొన్నారు. గుండ్లసాగరలో శనివారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ రామక్రిష్ణ, సర్పంచ్ నాగరాజు, ఎంపీడీఓ తాజ్ మస్రూర్, తహసీల్దార్ గుర్రప్ప ఈఓపీఆర్డీ శంకర్ పాలొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్షలా మారిందని పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేటకు సంబంధించిన వైద్యశిబిరం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపుల వద్ద స్థానిక ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి పౌష్టికాహార వస్తువుల ప్రదర్శనలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. పెంగరగుంటలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కన్వీనర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విద్యాసాగర్, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ మల్లిక, మండల కన్వీనర్ బాలాజీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, సింగల్‌విండో చైర్మన్ రాజారెడ్డి, కౌన్సిలర్లు కోదండరామయ్య, రహీంఖాన్, హేమంత్ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభించారు. ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, డాక్టర్ శిరీష, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, డీపీఎంఓ హర్షవర్దన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో పోషకాహారం స్టాల్స్ ఏర్పాటు చేశారు.

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని అర్బన్‌హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష కరపత్రాలు విడుదల చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, కౌన్సిలర్లు నరసింహులు, మమత, రామకృష్ణంరాజు, కమలమ్మ, సాజిదా, మంజునాథ్ పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్ ప్రారంభించారు. ఎంపీడీఓ రాజశేఖర్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, డా.వినాయక్, రమ్యశ్రీ, ఎల్లయ్య, ముర్వత్ బాషా, నాథమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, మధు, వాసుదేవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోవిందరెడ్డి, పాల్గొన్నారు.

రాజుపల్లిలో

పెద్దపంజాణి: రాజుపల్లి ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు జయకుమారి, శ్రీమీను, నందిని, మురళి, మురళీకృష్ణ, ఎంపీడీఓ అబ్దుల్‌రహీం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నేతలు శంకర్‌రెడ్డి, క్రిష్ణప్ప, పీఎస్‌లు శ్రీనివాసులు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: చిన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, సర్పంచ్ చంద్రమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేతలు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, ఎంపీటీసీ లేఖ్య, వైద్యాధికారి నారాయణస్వామినాయక్ పాల్గొన్నారు.

గానుగచింతలో..

రొంపిచెర్ల: గానుగచింత ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్యశిబిరంలో వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైద్యులు దినేష్ కుమార్ నాయక్, రిజ్వాన్, కె. హరిప్రియ, కిషోర్‌కుమార్, శ్రీనివాస్ ఎంపీటీసీ రమణమ్మ, సర్పంచ్ హేమలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్ పాల్గొన్నారు.

పుంగనూరులో

పుంగనూరు: పూజగానిపల్లె జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లె చెంగారెడ్డి, ఎంపీడీఓ నారాయణ, మెడికల్ ఆఫీసర్ సల్మా, నేతలు నరసింహులు, చంద్రారెడ్డి యాదవ్, బాబు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: నాగిరెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, వైద్యాధికారి విజయ్‌చంద్ర, సర్పంచ్ వెంకటేష్, వైస్‌సర్పంచ్ తబ్రాజ్‌బాషా పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండలంలోని సోగడబళ్లలో శనివారం ప్రారంభించారు. డాక్టర్లు వంశీకృష్ణ, ప్రసాద్, మణి, వెంకటసాయి, శివకుమారి తమ బృందంతో వైద్యపరీక్షలు, చికిత్స చేశారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చెంగప్ప, కృష్ణమూర్తి, ఎంపీడీఓ హేమమాలిని, సర్పంచ్ పూలకుంట భాస్కర్, ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.



పలమనేరు: శిబిరంలో పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు



పలమనేరు: ఐసీడీఎస్ స్టాల్స్



సదుంలో..



మంగళంపేటలో..



పెద్దపంజాణి: రోగులను పరీక్షిస్తున్న డా.శ్రీమీను



చిన్నూరులో..



గానుగచింతలో..



పుంగనూరులో మందుల పంపిణీ

రాష్ట్రంలో అగ్రగామి బాలాజి సూపర్‌బజార్



మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోష్

పలమనేరు: సహకార రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నడుస్తున్న కో-ఆపరేటివ్ సొసైటీగా పలమనేరు బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ నిలవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులోనూ వినియోగదారులకు మరిన్ని ఉత్తమ సేవలనందించనున్నట్టు సూపర్‌బజార్ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఆయన అధ్యక్షతన స్థానిక బాలాజీ సూపర్‌బజార్ సమావేశమందిరంలో సంఘ 49వ వార్షిక మహాజనసభ శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ మన సూపర్‌బజార్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ వినియోగదారులకు ఉత్తమ సేవలందిస్తోందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.20.27 కోట్ల అమ్మకాలు జరిపి రూ.27.92లక్షల లాభాలను గడించిందన్నారు. రాష్ట్రంలోనే సొంత నిధులతో నడపబడుతున్న సొసైటీగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకోవడం మిక్కిలి ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు పాలకవర్గం కృషిచేస్తుందని తెలిపారు. పాలకవర్గ సభ్యులు, షేరుహోల్డర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: రామకుప్పం వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకుడు శ్రీహరి తండ్రి డీజిల్ శ్రీనివాసులు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ శనివారం ఉదయం శ్రీహరి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రూ.10 వేలు ఆర్థికసాయం అందజేసి పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసానిచ్చారు. మండలంలోని వీర్నమల పంచాయతీ కుళ్లగానూరుకు చెందిన జయశంకర్, బగళనత్తం గ్రామానికి చెందిన వెంకటరమణ మృతిచెందడంతో ఎమ్మెల్సీ భరత్ ఆదేశాలతో బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయాన్ని సర్పంచ్‌లు రాజ్‌గోపాల్, మోహన్ నాయక్ అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, విజయ్ కుమార్ రెడ్డి, అప్పి, కేశవరెడ్డి, శంకర్, అబ్దుల్ పాల్గొన్నారు.

కాణిపాకంలో సాంస్కృతిక శోభ



బిందెలపై నాట్యం చేస్తున్న కళాకారులు



భరత నాట్యం చేస్తున్న కళాకారులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ప్రత్యేక బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి ఆస్థాన మండపంలో కళాకారులు, గాయకులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాజనాల బండలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వీరాంజనేయస్వామి

చౌడేపల్లె: సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చనలు, అభిషేక పూజలు చేశారు. ముళబాగల్, మదనపల్లె ప్రాంతాల్లో వివిధ చోరీ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు రాజనాలబండ వద్దకు చేరుకున్నారు. పుష్కరిణిలో మునిగి ఆలయం చుట్టూ ప్రదర్శన చేయించారు. స్వామి వారి పాదముద్రికలపై నిలబడి తాము ఎలాంటి తప్పు చేయలేదంటూ వారిచే సత్యప్రమాణకం చేయించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో రద్దీనెలకొంది. ఆలయ నిర్వాకులచే స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు,

వెంకటరామయ్య చెరువు ఆక్రమణల గుర్తింపు



హద్దులు గుర్తిస్తున్న అధికారులు

కుప్పంరూరల్: కుప్పం పట్టణం రాజీవ్‌కాలనీ సమీపంలోని వెంకటరామయ్య చెరువు ఆక్రమణలకు గురైనట్లు జేసీ శ్రీనివాసులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై స్పందించిన జేసీ సర్వే చేపట్టి హద్దులు గుర్తించాలని మున్సిపాలిటీలోని రెవెన్యూ విభాగాన్ని ఆదేశించారు. శనివారం అధికారులు వెంకటరామయ్య చెరువు సర్వే చేసి హద్దులు గుర్తించారు. చెరువు చాలా వరకు ఆక్రమణలకు గురైనట్లు అధికారులు గుర్తించారు. దీనిపై త్వరలో చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా తెలిపారు. శనివారం మేనేజర్ రసూల్‌ఖాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కౌన్సిలర్ మనోహర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ రెడ్డెమ్మ మాట్లాడుతూ జగనన్న మార్ట్ నిర్వహణలో లోపాలున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమావేశాలు తమ పరిధిలో లేవని, వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. జగనన్న మార్ట్‌పై చర్యలు తీసుకుని పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని ఎంబీటీ రోడ్డు విస్తరణ కార్యక్రమాలకు రూ.52 కోట్లు, కౌండిన్య నది కాలువలో సిమెంటు కాలువల నిర్మాణానికి రూ.20 కోట్లు విడుదలయ్యాయని, పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికలలోపు పనులను పూర్తిచేసి, ఆదర్శ పుంగనూరుగా మారుస్తామన్నారు. వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న నేతలు

వి.కోట: జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని పాముగానిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం తెలిపారు. శుక్రవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో భాగంగా నియోజకవర్గ స్థాయి పోటీలకు బైరెడ్డిపల్లిలోని అగస్త్య పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన అండర్ -14 విభాగంలో బాలికలు ప్రథమ స్థానం, అండర్ 17-విభాగంలో బాలురు ప్రథమస్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్సీ భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్, సుధీర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పీడీ సురేష్‌బాబును ఉపాధ్యాయులు, హెచ్‌ఎం అభినందించారు.

పాల శీతలీకరణ కేంద్రం పరిశీలన



పాల శీతలీకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ

పూతలపట్టు: మండలంలోని పాల శీతలీకరణ కేంద్రాలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఆయన పోలవరం పంచాయతీలో నిర్మిస్తున్న వైఎస్సార్ పాలశీతలీకరణ కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పీఆర్ ఎస్‌ఈ చంద్రశేఖర్‌రెడ్డి, పీఆర్ ఏఈ ప్రసాద్, తహసీల్దార్ విజయభాస్కర్, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.